సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :55,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, గురువారం 12- 03 - 2026

## ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం

- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి
- ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్ 5000 లక్ష్యాలను ఛేదించామని స్పష్టీకరణ
- కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్య ముగియవచ్చని ట్రంప్ సూచన



ఇరాన్‌తో జరుగుతున్న సైనిక చర్యలో అమెరికా, ఇజ్రాయెల్ నిర్ణయాత్మక విజయం సాధిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు

ఇరాన్‌కు వ్యూహాత్మక మద్దతును ప్రకటించిన పుతిన్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో మిగతా 2లో

## వారసత్వాల ద్వారా రాజకీయాల్లోకి రాలేదు



- వారసత్వాల ద్వారా రాజకీయంలోకి రాలేదని, ఉద్యమాల ద్వారానే రాజకీయ నాయకుడిగా ఎదిగానని అక్రమ కేసులకు భయపడేది లేదని, న్యాయవ్యవస్థ పై నమ్మకం ఉందని..ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం తప్పదని మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు.
- ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నాయకులు ఆగడాలు చలాయిస్తున్నారని తెలిపారు.
- బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే నెపంతో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా దిగిన సమయంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

వారసత్వాల ద్వారా రాజకీయంలోకి రాలేదని, ఉద్యమాల ద్వారానే రాజకీయ నాయకుడిగా ఎదిగానని అక్రమ కేసులకు భయపడేది లేదని, మిగతా 2లో

### అందుకే ఢిల్లీ కాలుష్యాన్ని, బెంగళూరుల
## ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నాయి

**గ్రేహౌండ్స్‌ను ఇంకోచోట వాడుకోవాలి**

- పోస్టింగులు ఎలా వస్తున్నాయో చూస్తున్నారుగా..
- పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు వస్తున్నాయన్న సీఎం
- కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలన్న ముఖ్యమంత్రి
- సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లే అన్న సీఎం
- దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.



దేశ రాజధాని ఢిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోందని, బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోందని, ముంబై, చెన్నై నగరాలు వరద సమస్యలను చూస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీసు శాఖకు గౌరవం పెరుగుతుందని అన్నారు. మిగతా 2లో

### 'ప్రభుత్వం ఎవరిది?
## కాంగ్రెస్‌దా..?, ఓవైసీదా?'

కార్యకర్తల అంకితభావమే బీజేపీ బలం

ఓవైసీ పిలుపుతో వేల కోట్లు సమీకరిస్తామని అంటున్నారు

తెలంగాణలో ప్రజాపాలన నడవడంలో లేదని, రజాకార్ పాలన నడుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజమెత్తారు.

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నిర్ణయం తీసుకునే ముందు ఓవైసీ అనుమతిని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారని ఆరోపించారు.



హైదరాబాద్: తెలంగాణలో ప్రజాపాలన నడవడంలో లేదని, రజాకార్ పాలన నడుస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నిర్ణయం తీసుకునే ముందు ఓవైసీ అనుమతిని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ పరిపాలన ఓవైసీ చేతుల్లో ఉందా ? అంటూ ప్రశ్నించారు. ప్రజల కోసం కాదు... మిగతా 2లో

## నిధులు కేంద్రం దయ కాదు తెలంగాణ హక్కు



- తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.
- కేంద్రం నుంచి వచ్చే నిధులు కేంద్రం దయ కాదు.. తెలంగాణ హక్కు అని తెలంగాణ ప్రజలు పనులు చెల్లిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను మిగతా 2లో

### దేశంలో ఏ అమ్మాయీ
## అవకాశాల కొరతతో వెనుకబడొద్దు'

**ఏఐ, ఆటోమేషన్‌పై పట్టు పెంచుకోవాలి**

యువతకు మోదీ సూచన

"విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలు, సాంస్కృతిక రంగాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే మాధ్యమాలు.

దేశ విద్యా రంగాన్ని వాస్తవిక ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను మరింత వేగవంతంచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.



దేశ విద్యా రంగాన్ని వాస్తవిక ప్రపంచ ఆర్థికవ్యవస్థతో అనుసంధానించే ప్రక్రియను మరింత వేగవంతంచేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మిగతా 2లో

### ఇళ్లను కూల్చివేసిన చోటే
## కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలి

**నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు: కవిత**

- వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత
- అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు.



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా

## రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు



- రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు.
- ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. మిగతా 2లో

### ఆరు గ్యారెంటీల చట్టబద్ధతకు
## శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు

**గండిపేట గోల్కొండ రిసార్ట్స్‌లో బీఆర్ఎస్ వర్క్‌షాప్**

- గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో నేడు బీఆర్ఎస్ వర్క్‌షాప్ నిర్వహించనుంది.
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు.. పార్టీ ప్రజాప్రతినిధులకు అసెంబ్లీ వ్యవహారాలు, వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.
- కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు.



గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్ లో నేడు బీఆర్ఎస్ వర్క్‌షాప్ నిర్వహించనుంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు.. పార్టీ ప్రజాప్రతినిధులకు అసెంబ్లీ వ్యవహారాలు, వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. సభలో ప్రజాప్రతినిధులు ఎలా వ్యవహరించాలి, ప్రజల సమస్యలను ఏ విధంగా లేవనెత్తాలి అనే అంశాలపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన నియమనిబంధనలు (రూల్ బుక్), రాజ్యాంగ సంబంధిత అంశాలు, మిగతా 2లో

## 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి



- మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ అందుబాటులోకి..
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులపై సమీక్షలో మంత్రి ఉత్తమ్
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే 30 నెలల్లో పూర్తి చేసి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామని మిగతా 2లో

## ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్

స్వల్పకాలికమేనని, ప్రపంచ భద్రత, శాంతి కోసం మనం చెల్లించే "చిన్న మూల్యం" మాత్రమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రుత్ సోషల్' లో ఒక పోస్ట్ చేశారు. 'ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగిపోయిన వెంటనే చమురు ధరలు వేగంగా పడిపోతాయి. అమెరికా, అలాగే ప్రపంచ భద్రత, శాంతి కోసం ఈ మాత్రం స్వల్పకాలిక ధరల పెరుగుదలను భరించడం చాలా చిన్న విషయం' అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించినప్పటి నుంచి చమురు ధరలు భారీగా పెరిగాయి. మార్చి 1983 తర్వాత ఒకే వారంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా చమురు ఉత్పత్తి, రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ఆదివారం నాటికి చమురు ధరలు ఏకంగా బ్యారెల్‌కు 100 డాలర్ల మార్క్‌ను దాటాయి. గత మూడున్నరేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం. ఇంధన ధరల పెరుగుదలపై అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ స్పందిస్తూ.. గ్యాస్ స్టేషన్ల వద్ద అమెరికన్లకు ఈ ధరల భారం మరికొన్ని 'వారాల పాటు' తప్పకపోవచ్చని అంగీకరించారు. అయితే, ఈ ఇబ్బంది నెలల తరబడి ఉండబోదని, కొద్ది వారాల్లోనే పరిస్థితులు చక్కబడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ దురాక్రమణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా-ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## వారసత్వాల ద్వారా రాజకీయాల్లోకి రాలేదు

న్యాయవ్యవస్థ పై నమ్మకం ఉందని..ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం తప్పదని మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ నాయకులు ఆగడాలు చలాయిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే నెపంతో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా దిగిన సమయంలో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా మంగళవారం చెన్నూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేతనపల్లిలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని తమకు నమ్మకం ఉన్న నాయకులను గెలిపించుకుంటే ప్రజల తీర్పును ఓర్వలేక అక్రమ దారిలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు పొందాలని మంత్రి వివేక్ దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నాడని ఆయన అన్నారు. అక్రమంగా కేసులు బనాయించి 16 రోజులు జైలులో పెట్టించి వివేక్ రాక్షస ఆనందాన్ని పొందుతున్నాడని తెలిపారు. తాను ఏసీ రూములలో పెరిగి మంత్రి వివేక్ లాగా వారసత్వం ద్వారా రాజకీయంలోకి రాలేదని ఉస్మానియా సాక్షిగా ఉద్యమ పోరాటాల ద్వారానే నాయకునిగా ఎదిగినానని ఉద్యమ సమయంలో ఎన్నో కేసులను జైలు జీవితాన్ని అనుభవించానని జైలుకు వెళ్లడం కొత్తేమీ కాదన్నారు. క్యాతనపల్లిలో మంత్రి వివేక్ చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. రాజ్యాంగబద్ధంగా బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే ఓర్వలేని మంత్రి అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నాడని ఆయన అన్నారు. మంత్రి వివేక్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. చెన్నూరు నియోజకవర్గంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు 45 వేల ఉద్యోగాలు కల్పించాలని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 200 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, మంత్రికి దమ్ముంటే 300 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రజల తరపున పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిధులు కేంద్రం దయ కాదు తెలంగాణ హక్కు

నెరవేర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు కేంద్రం దయ కాదు.. తెలంగాణ హక్కు అని తెలంగాణ ప్రజలు పనులు చెల్లిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్?కి బహిరంగ లేఖ రాశారు. పార్లమెంట్‌లో జరుగుతున్న కేంద్ర బడ్జెట్ చర్చలో తెలంగాణకు సంబంధించి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్ట్ లపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు చర్చించాలన్నారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి బడ్జెట్?లో భారీగా నిధులు కేటాయిస్తున్నారు. మేము దానిని వ్యతిరేకించడం లేదు. ఆ రాష్ట్రానికి కేటాయిస్తున్న బడ్జెట్‌లో సగం నిధులైన కేంద్రం తెలంగాణకు ఇవ్వాలన్నారు. ఎన్నికలు, రాజకీయాలు వేరు రాష్ట్ర అభివృద్ధిపై వివక్ష వద్దు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్రంతో కొట్లాడి రాష్ట్రానికి నిధులు సాధించాలన్నారు. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లను ఇంకా విస్మరించడం తగదన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సమాఖ్య స్ఫూర్తిని లక్ష్యాన్ని గౌరవిస్తూ రాష్ట్రాలకు పన్నుల వాటలో న్యాయం చేయాలన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్రం తన వాటాను తగ్గించుకుంటోందని తద్వారా రాష్ట్రాల మీద భారాలు మోపుతున్నారు. ఇది సరికాదన్నారు. కేంద్ర ప్రయోజత పథకాల్లో కేంద్ర వాటా 90 శాతం ఉండే విధంగా పునరుద్ధరించాలన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి, సామాజిక పెన్షన్లు గత పదిహేనులుగా నామమాత్రంగా ఇస్తున్నారు. ఆయా మొత్తాలను పెంచాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. 12 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఒక్క పెద్ద ప్రాజెక్ట్ కూడా ఇవ్వలేదని, కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కేంద్రం చేయుతనందించాలన్నరు. తెలంగాణపై కేంద్రం స్పష్టమైన వివక్ష చూపుతోందన్నారు. దేశ ఆర్థిక వృద్ధికి కీలకంగా దోహదపడుతున్న తెలంగాణకు ఈ బడ్జెట్‌లోనూ చేయడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడి 12 ఏళ్లు గడిచినా విభజన చట్టం హామీలు అమలు చేయడంలో కేంద్రం దారుణంగా విఫలమైందని తెలంగాణకు ఐఐఎం, నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఊసు లేదు. ఒక్క ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం చేయడం లేదన్నారు. పార్లమెంట్?లో తెలంగాణ నుండి బీజేపీ ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు.. ఇక్కడి నుండి 8 మంది ఎంపీలుగా గెలిపించినా తెలంగాణపై ఈ వివక్ష తగదన్నారు.

## రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## 30 నెలల్లో 'పాలమూరు' పూర్తి

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. మార్చి 2027 నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో సహా దక్షిణ తెలంగాణ ప్రాంతానికి సాగునీరు అందించే ప్రాజెక్టులకు అవసరమైన నిధులు, వనరులను కల్పించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కల్వకుర్తికి రూ.909 కోట్లు, నెట్టెంపాడుకు రూ.252 కోట్లు, బీమాకు రూ.200 కోట్లు, కోయిల్‌సాగర్‌కు రూ.185 కోట్లు కలిపి మొత్తం రూ.1546 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగిరం చేయడంలో భాగంగా భూసేకరణ కోసం రూ.5వేల కోట్లను కేటాయిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ఆదివారం ఆయన జలసౌధలో సమీక్షించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.35,200 కోట్ల అంచనాలతో పరిపాలనపర అనుమతులు జారీ చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.27,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 90 శాతం పనులు పూర్తి చేసినట్టు చెప్పుకుంటోందని తప్పుబట్టారు. అంత ఖర్చుచేసినా ఎకరానికి సాగునీరు అందించలేదన్నారు. తాజాగా అంచనాలు రూ.55 వేల కోట్లకు పెరిగాయని, డిస్ట్రిబ్యూటరీల వ్యయం కలిపితే రూ.80వేల కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై రూ.7,161 కోట్లను ఖర్చు చేసిందన్నారు. జూరాల ప్రాజెక్టు గరిష్ట నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలు కాగా, పూడికతో 9 టీఎంసీలకు తగ్గిపోయిందని ఉత్తమ్ తెలిపారు. నిల్వ సామర్థ్య పునరుద్ధరణకు తక్షణమే పూడిక తొలగింపు పనులను చేపడతామని ప్రకటించారు.

## అందుకే ఢిల్లీ కాలుష్యాన్ని, బెంగళూరు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నాయి

కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలని అన్నారు. సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో మాత్రం 5 శాతం అందిస్తోందని అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని అన్నారు. 'ఈ రెండేళ్లలో 90 శాతం అధికారులకు పోస్టింగులు ఎలా వస్తున్నాయో టీవీల్లో చూసి ఉంటారు. అధికారులను ఏ, బీ, సీ కేటగిరీలుగా మార్చుకొని పెట్టుకున్నా. దానికి అనుగుణంగానే వారికి పోస్టింగ్స్ ఇస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తాను రైట్ కావచ్చని, రాంగ్ కావచ్చని అంటూనే.. మీరంతా డేటా పెట్టుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. టార్గెట్ పెట్టుకోకుండా ఏ పరీక్ష రాసినా.. ఉత్తమ ఫలితాలు సాధించలేరన్నా రు. తెలంగాణ పోలీసు అకాడమీలో సోమవారం జరిగిన 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కింది స్థాయి ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకోవాలని, వారితో ఉన్నతాధికారులు కనెక్ట్ కావాలని, అప్పుడే సమస్యలను పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసింగ్‌లో మానవీయ కోణం పెరగాలని, మనతో పనిచేసే సిబ్బంది గౌరవాన్ని, అవసరాలను గుర్తించి సహాయం చేస్తే మనకోసం వాళ్లు వంద శాతం పని చేస్తారని చెప్పారు. ఇప్పటికీ తాను సర్పంచుల తో మాట్లాడుతూ నిర్ణయాల్లో మార్పులు చేసుకుంటున్నానని, వింటే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మన్‌కీబాత్‌లో ఆయన (మోదీ) చెప్పేది ఒక సైడే వినాల్సి ఉంటుందని, మనం చెప్పే ది ఉండదన్నారు. పోలీసుశాఖకు బడ్జెట్ కేటాయింపులు పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రతి డిసెంబరులో ఈ రిట్రీట్ చేయాలని సూచించారు. 'ప్రస్తుతం సైబర్ క్రైం.. డ్రగ్స్.. డార్క్ వెబ్‌సైట్.. ఇలా నేర స్వరూపమే మారిపోయింది. ఎక్కడెక్కడో కూర్చుని మొబైల్ ద్వారా సైబర్ నేరాలు చేసేస్తున్నారు. డ్రగ్స్ సరఫరా చేసేస్తున్నారు. ఈ కొత్త సమస్యలను పరిష్కరించేలా పోలీసులు అప్‌గ్రేడ్ కావా లి' అని చెప్పారు. డిజిటల్ ఎవిడెన్స్‌కు ప్రాధాన్యం పెరిగిందని, సాంకేతిక నైపుణ్యమున్న అధికారులు లేరన్నారు. 'ఎక్కడ ఏ సమస్య వచ్చినా మొట్టమొదట బద్‌నామ్ అయ్యేది పోలీస్ వ్యవస్థ. ఏ ఆపతి వచ్చినా సాయం కోసం ప్రజలు చర్దిసది పోలీస్ వైపే. ఆయా సమస్యల పరిష్కారానికి ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ వంటి వ్యవస్థలు ఏర్పాటు చేశారు. కానీ, ఇప్పుడు ప్రపంచంలో వచ్చిన మార్పులకు ఈ వ్యవస్థలు సరిపోవడం లేదు' అని చెప్పా రు. నార్కోటిక్స్, సైబర్ క్రైమ్‌కు సంబంధించి మీరు ఇచ్చిన ప్రతిపాదనలు చట్టం రూపంలోకి తేవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని, ఇందుకు డీజీపీ, సీఎస్, న్యాయ, ఆర్థిక, రవాణాశాఖల కార్యదర్శులతో సీఎస్ ఆధ్వర్యం లో కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసు స్టేషన్లలో సిబ్బందిని రేషనలైజ్ చేయాలని సూచించారు. కూంబింగ్ చేయాల్సిన అవసరం ఇక లేదు కనక గ్రేహౌండ్స్ సిబ్బందిని మరోచోట వాడుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఒక డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని, దానికో ఉన్నతాధికారిని పెట్టాలని, ఏ పోలీసు స్టేషన్లో నేరం జరిగినా.. విచారణలో సేకరిస్తున్న సమాచారాన్ని ఇక్కడ నిక్షిప్తం చేయాలని, అప్పుడు భవిష్యత్తు దర్యాప్తులో దాన్ని సాంకేతికత సాయంతో వాడుకోవచ్చని సూచించారు. పోలీసు శాఖలో కృతిమ మేధ వినియోగం పెరగాలన్నారు. ట్రాఫిక్ ప్రధాన సమస్యని, ఫిజికల్ పోలీసింగ్ పెరగాలని నిర్దేశించారు. ప్రజల ప్రవర్తన మారకుండా ఎన్ని చట్టాలు చేసినా మార్పు రాదన్నారు. రాబోయే 25 ఏళ్లకు యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ బలోపేతానికి నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, వాటిని సక్రమంగా వాడాలని సూచించారు

సీఎం ఆదేశించారు. భూ ఆక్రమణ వాస్తవమని తేలితే ఆక్రమణ దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఓ రైతు భూమిని బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తన అనుచరుల పేరుతో మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఏపీలో మొత్తం 3.40 లక్షల ఎకరాలు ఉందని ప్రస్తావించారు. అందులో 1.95లక్షల ఎకరాలు 22ఏ కింద పెట్టారని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కింద లక్షల ఎకరాల భూములను అధికారుల ప్రమేయం లేకుండానే ఇష్టారాజ్యంగా తారుమారు చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు పాన్యంలో పాస్ బుక్‌ను చించేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తానని తాను హామీ ఇచ్చానని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశానని తెలిపారు. గతంలో తాను రెవెన్యూ మంత్రిగా పని చేశానని.. రెవెన్యూ సమస్యలు, చట్టాలపై పూర్తిగా అవగాహన ఉందని స్పష్టం చేశారు. భూములు ట్యాంపరింగ్ జరగకుండా డిజిటల్ పాస్ బుక్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. పట్టాదారు పాస్ పుస్తకాల ప్రింటింగ్‌కు అయ్యే ఖర్చు మొత్తం తమ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. నూటికి నూరు శాతం డిసెంబర్ నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తామని మాటిచ్చారు. అనుభవంలో ఉన్న రైతులకు నెలలోపు పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తామని చెప్పుకొచ్చారు. ఎవ్వరికీ డబ్బులు ఇవ్వకుండా అరగంటలో రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రేషన్ పింఛన్ కోసం కుటుంబాలు విడిపోతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రానున్న రోజుల్లో ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తాము ఆలోచిస్తున్నామని వ్యాఖ్యానించారు. పిల్లల బాధ్యత భార్య, భర్తలదేనని చెప్పుకొచ్చారు. ఆడవారితో పాటు మగవారికి కూడా రెండు నెలలు సెలవులు ఇస్తానని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ 50 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లన్నీ గుంతలు లేకుండా చేశామన్నారు. పంచాయతీ రోడ్లపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో చర్చించానని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడలో డ్రోన్ సిటీతో పాటు అనేక పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పరిశ్రమల ద్వారా భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఐదేళ్లు కరెంట్ చార్జీలు పెంచనని స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు. చదువు రాని వాళ్ల కోసం రానున్న రోజుల్లో మాట్లాడే మాటలను టెక్స్ట్‌గా కన్వర్ట్ చేసి సొల్యూషన్ చూపిస్తామని చెప్పుకొచ్చారు. గుజరాత్‌లో చాలా ఏళ్ల నుంచి ఒకే ప్రభుత్వం కొనసాగుతోందని.. ఏపీలో కూడా అలాగే ఉండాలని ఆకాంక్షించారు.

## ఆరు గ్యారెంటీల చట్టబద్ధతకు శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు

చర్చల సమయంలో పాటించాల్సిన విధానాలపై కూడా వివరణ ఇవ్వనున్నారు. ప్రజా సమస్యలను సమర్థంగా సభలో ప్రస్తావించేందుకు అవసరమైన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. వర్క్‌షాప్‌ను కేటీఆర్ ప్రారంభించనుండగా, ముగింపు సమావేశంలో హరీశ్ రావు కీలక సూచనలు చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది. కాగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్నాయి. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి చేయలేదని ఆయన గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ భవనంలో సిరిసిల్ల, వేములవాడ మునిసిపాలిటీల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులతో 'రాహుల్ బంధు' అనే కొత్త పథకం మొదలుపెట్టాడన్నారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకాన్ని రేవంత్ పక్కాగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకం ద్వారా రేవంత్ తన సీఎం సీటును కాపాడుకుంటున్నారని, సామంతరాజులా రాహుల్ కుటుంబానికి కప్పం కడుతున్నారని వ్యాఖ్యానించారు. రాహుల్‌కు చెల్లించాల్సిన కప్పం కోసం హైదరాబాద్ నుంచి ఖమ్మం దాకా పేదల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్‌రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నడు. ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలె. ఆ కప్పం కట్టేందుకు పేదల ఇండ్లు, భూములు అగ్గువకు పెడుతున్నడు. పేదల ఇండ్లు కూలగొట్టి ఢిల్లీకి కప్పం కడుతున్నడు. అన్నదాతలకు నాలుగు విడతలుగా రైతుభరోసా ఎగ్గొట్టి, కాంగ్రెస్ నాయకత్వానికి ఏడాదికి వెయ్యికోట్లు పంపుతున్నడు. రాజన్న సిరిసిల్ల, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో రైతుబంధు లేదుగానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్తగా రాహుల్ బంధు పథకం తెచ్చిండని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవాచేశారు. రాహుల్ బంధు పథకం అంటే రాహుల్ గాంధీకి సంవత్సరానికి వెయ్యి కోట్లు ఇచ్చే పథకమని దెప్పిపొడిచారు. రైతుబంధు పథకాన్ని ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, మూడుసార్లు ఎగ్గొట్టాడని మండిపడ్డారు. సీఎం సీటు కాపాడుకోవడానికి గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు ఇస్తున్నాడని విమర్శించారు. రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్ రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నాడని, ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలని, ఆ కప్పం కట్టేందుకు పేదల ఇండ్లు, భూములు అగ్గువకు పెడుతున్నాడని, పేదల ఇండ్లు కూలగొట్టి కప్పం కడుతున్నాడని నిప్పులు చెరిగారు. తెలంగాణ వార్తాపత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ సోమవారం పర్యటించారు. ముందుగా తంగళ్లపల్లి మండలం జిల్లెల్లలో గీత కార్మికుడు సాయిలి కిషన్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. తర్వాత సిరిసిల్లలోని సుభాష్‌నగర్‌లో కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సిరిసిల్ల తెలంగాణ భవన్ వేదికగా నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లోని పలువురు సర్పంచ్‌లు, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ తదితర పార్టీల నేతలు చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లను ఆత్మీయంగా సత్కరించారు. సాయంత్రం బీవైనగర్‌లోని షాదీఖానలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకు ముందు చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ తీరుపై ధ్వజమెత్తారు. 'ఈరోజు రాష్ట్రంలో రైతులు దుఃఖంలో ఉన్నరు. రైతు బంధు రాదు.. కరెంట్ రాదు.. బోనస్ రాదు.. పంటలు కొనరు.. రైతాంగ పరిస్థితి ఆగమైపోయింది' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 'మూడో పంటకు రైతుబంధు ఇయ్యరా? అని నాడు పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు మూడో పంటకు కాదు కదా, రెండో పంట నాటేసి మూడు నెలలైనా ఇంతవరకు రైతుబంధు వెయ్యలే' అని మండిపడ్డారు. 'ఆనాడు ఎన్నికల ముందు నవంబర్‌లో తీసుకుంటే రైతు బంధు రూ. పదివేలు వస్తది.. డిసెంబర్‌లో మేం అధికారంలోకి రాగానే 15 వేలు ఇస్తమని రేవంత్‌రెడ్డి చెప్పిండు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, ఇందిరాగాంధీ, చివరికి దేవుండ్ల మీద కూడా ఒట్లుపెట్టి డబ్బాలో ఓట్లు వేయించుకొని పత్తాలేకుండా పోయిండు. మున్సిపల్ ఎన్నికలు కాగానే రైతులకు రూ.9 వేల కోట్ల రైతు భరోసా వేస్తానని ఫిబ్రవరిలో రేవంత్ చెప్పిండు. ఎన్నికలై నెల రోజులైనా ఎందుకు వేయలేదు?' అని తూర్పారబట్టారు. పంట పంటకు బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారని, బోనస్ లేదు, రుణమాఫీ లేదని, ఈ నాయకులకు సిగ్గు కూడా లేదని దుయ్యబట్టారు.

## దేశంలో ఏ అమ్మాయీ అవకాశాల కొరతతో వెనుకబడొద్దు'

కృత్రిమ మేధ(ఏఐ), ఆటోమేషన్, డిజిటల్ ఎకానమీ వంటి సబ్జెక్టులపై మరింత దృష్టిపెట్టడం ద్వారా అనుసంధానం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం ఢిల్లీలో జరిగిన పోస్ట్--బడ్జెట్ వెబినార్‌లో మోదీ మాట్లాడారు. "విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, పర్యాటకం, క్రీడలు, సాంస్కృతిక రంగాలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే మాధ్యమాలు. సంస్థలు, పరిశ్రమల అవసరాలు తీర్చేలా విద్యారంగం మారాలి. అందుకే మార్కెట్ అవసరాలు, వాస్తవిక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తగ్గట్లుగా నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చాం" అని అన్నారు. "యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ (ఏవీజీసీ) రంగం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలి. ఆవిష్కరణల ఆధారిత ఆర్థికవ్యవస్థకు అనుగుణంగా పరిశ్రమలు, పరిశోధనశాలలతో విద్యాలయాలు అనుసంధానం కావాలి. పారిశ్రామిక సౌజన్యం, పరిశోధనల ఆధారిత అభ్యసనలకు కేంద్రాలుగా రూపాంతరం చెందాలి. అప్పుడు విద్యార్థులు విద్యాలయాల్లో పారిశ్రామికావసరాలకు తగ్గ పరిశోధనలు చేసి సఫలీకృతులవుతారు" అని మోదీ అన్నారు. "స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమేటిక్స్) కోర్సులపై అమ్మాయిలు ఆసక్తిచూపడం శుభసూచకం. భావి సాంకేతికతల గురించి మాట్లాడుకునే వేళ దేశంలో ఏ అమ్మాయి అవకాశాల కొరతతో వెనుకబడొద్దు" అన్నారు. పలు కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల అధికారులు, నిపుణులు, ప్రైవేట్ రంగ భాగస్వాములతో పాటు పలువురు ప్రముఖులు వెబినార్‌లో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రపతి ముర్మును ఘోరంగా అవమానించిందని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఒక దళితురాలిని అవమానించిన ఆ పార్టీని బెంగాల్ ప్రజలు క్షమించబోరని తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ ఆదివారం ఢిల్లీలో పర్యటించారు. 'వికసిత్ ఢిల్లీ' నిర్మాణంలో భాగంగా రెండు మెట్రో కారిడార్లు సహా దాదాపు రూ.33,500 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. బెంగాల్‌లో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్న సంతాల్ గిరిజన సదస్సును తృణమూల్ బహిష్కరించిందని ఆరోపించారు. ఇది రాజ్యాంగానికి, దేశ ఆడబిడ్డలకు జరిగిన ఘోర అవమానమన్నారు. తృణమూల్ ను దేశ ప్రజలు, గిరిజన సమాజం, మహిళలు ఏనాటికీ క్షమించరన్నారు. అహంకారపూరిత రాజకీయాలను ప్రజలు కచ్చితంగా తిప్పికొడతారని చెప్పారు. ఢిల్లీ అభివృద్ధి ఒక నగరానికి పరిమితం కాదని, దేశ ప్రతిష్టతో ముడిపడి ఉందని మోదీ ఉద్ఘాటించారు. ఢిల్లీ మెట్రో రైలు నెట్‌వర్క్‌ను రికార్డు స్థాయిలో 375 కిలోమీటర్లకు విస్తరిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత నారీ శక్తిని ప్రధాని మోదీ ప్రశంసించారు. రాజకీయాలు, సైన్స్, క్రీడలు తదితర రంగాల్లో మహిళలు నూతన శక్తితో ముందుకు సాగుతున్నారని మోదీ కొనియాడారుచూసుకోవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బూత్ లెవల్ కమిటీ సమావేశం జరిగింది.

## ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలి

నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పేదల కోసం గళమెత్తిన తనను ఒక ఉగ్రవాదిలా భావించి అరెస్ట్ చేశారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు .హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కవిత, వెలుగుమట్లలో పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను అధికారులు కర్కశంగా కూల్చివేసిన తీరును తప్పుబట్టారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చేవి అని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను పెద్దలకు కట్టబెట్టేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. కూల్చివేసిన చోటే మళ్లీ ఇళ్లను నిర్మించి బాధితులకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ, ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న తీరును గమనించాలని కవిత సూచించారు. ఈ అన్యాయంపై ఆయనకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. బాధితుల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఉన్నారని, పరీక్షల సమయంలో వారిని రోడ్డున పడేయడం కలెక్టర్, జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ఆమె నిలదీశారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, అవసరమైతే కోర్టులో పిల్ వేసి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. భూదాన్ భూములు అంటేనే పేద వాళ్ళకు ఇచ్చినవని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో నిరాహారదీక్ష చేసిన కవితను పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా జాగృతి కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వెలుగుమట్ల ఇళ్లు కూలగొట్టి అధికారులు కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. బాధితులను అంబేద్కర్ భవన్‌లో ఉంచారని.. బాధితుల పట్ల ప్రభుత్వం పగబట్టినట్టుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జేఏసీ నేత విశారదన్‌తో కలిసి ఉద్యమించామని కవిత అన్నారు. నిరవధిక దీక్షకు దిగితే తాను టెర్రరిస్ట్ అయినట్లు అరెస్ట్ చేశారని ఫైర్ అయిన కవిత.. సమస్య పరిష్కారం అయ్యే వరకు దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. పెద్ద వాళ్లకు భూములు అప్పగించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. కూలగొట్టిన చోటే వాళ్ళకు ఇళ్ళు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ.. వెలుగుమట్లలో ఏం జరిగిందో తెలుసుకోవాలన్నారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఒక్కరి తప్పు ఉంటే అందరి ఇళ్ళు కూల్చుతారా అని ప్రశ్నించారు.

## 'ప్రభుత్వం ఎవరిది? కాంగ్రెస్‌దా..?, ఓవైసీదా?'

ఓవైసీ కోసం ప్రభుత్వం నడుస్తోందా ?' అని నిలదీశారు. తెలంగాణలో ప్రభుత్వం ఎవరిది?, కాంగ్రెస్‌దా.. లేక ఓవైసీదా? అని ట్వీట్ చేశారుతెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ మండిపడ్డాఉ. ' తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు రోజుకొక లాగా మారుతున్నాయి. ఒకవైపు పేదలు, దళితులు, గిరిజనులకు భూమి లేదని చెబుతున్నారు. కానీ జర్నలిస్టులకు, మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు భూమి ఇస్తామని హామీ ఇస్తున్నారు. పెన్షన్లు క్లియర్ చేయడానికి ప్రభుత్వానికి డబ్బులు లేవని అంటున్నారు. కానీ ఓవైసీ ఒక పిలుపు ఇస్తే మూసీ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు సమీకరిస్తామని చెబుతున్నారు. కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇంకా పెండింగ్‌లోనే ఉంది. కానీ అమ్మాయిలకు ఉచిత జుఎ స్కూటీలు ఇస్తామని కొత్త హామీలు ఇస్తున్నారు' అని విమర్శించారు. "బీజేపీ కార్యకర్తల అంకిత భావమే పార్టీ బలం. కార్యకర్తల త్యాగాల వల్లనే బీజేపీ ఈరోజు దేశవ్యాప్తంగా విస్తరించింది" అని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్' కార్యక్రమంలో ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. దేశంలో ఎమర్జెన్సీ సమయంలో విద్యార్థి పరిషత్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను నిర్బంధించినా భయపడక ఉద్యమాలు చేశారని, ఆ త్యాగాల పునాది మీదనే ఈరోజు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని, అనేక రాష్ట్రాల్లో అధికారాన్ని సాధించిందన్నారు. అదే త్యాగస్ఫూర్తి, అదే అంకితభావంతో పనిచేస్తే తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అనేక చోట్ల బీజేపీ రెండో స్థానంలో నిలిచిందని రాంచందర్‌రావు పేర్కొన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. 'ఈశాన్య రాష్ట్రాల్లో ఆర్ఎ?సఎస్, ఏబీవీపీ కార్యకర్తలను కిడ్నాప్ చేయడం, హత్యలు చేయడం వంటి ఘటనలు జరిగేవి. అలాంటి కఠిన పరిస్థితుల్లోనూ కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా పోరాడినందువల్లే ఆ ఏడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ బలంగా ఎదిగింది" ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిన లూటీ ప్రయత్నం గుట్టు రట్టయిందని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓ ఫైనాన్షియల్ బిడ్‌ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని తాము నిలదీయడంతో.. శ్రీరాంపూర్ ఓసీ-2 టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిమాండ్‌కు తలొగ్గి ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతానికి పూర్తయిందన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని, సీఎం బావమరిది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగివస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు. ఆన్‌లైన్ టెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికి సీఎం బావమరిది సృజన్‌రెడ్డి నేతృత్వంలో కావాలని 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని, దీంతో టెండర్ వేయకముందే ఎవరెవరు టెండర్ వేస్తున్నారో ముందుగానే తెలుసుకున్నారన్నారు.

## వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందున్న వార్డు కౌన్సిలర్ బిట్ల.నికిత ప్రేమ్







**సదాశివపేట మార్చి 11 హంసకలం వార్త తెలుగు దినపత్రిక:** సదాశివపేట మున్సిపాలిటీ 18వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ మరియు చెత్త సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్న 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ శుభ్రపరచడం, చెత్తను తొలగించడం వంటి పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ అధికారులు మరియు సిబ్బందితో కలిసి పనులను పూర్తిచేయిస్తున్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే ప్రజా ప్రతినిధిగా వారి సేవలు అభినందనీయం. అని వార్డు ప్రజలు కోరారు.

## విలేకరిపై కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు




**మార్చి 11 (హంస కలంన్యూస్):** కన్నెపల్లి మండల కేంద్రంలో ఈరోజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్‌మీట్ నిర్వహించి విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 05-03-2026న ఎన్కే-24 రిపోర్టర్ చెందే చంద్రశేఖర్ కన్నెపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని, అక్రమాలు జరుగుతున్నాయని వార్త ప్రచురించారని తెలిపారు. ఆ వార్త రాసిన కారణంగా కాంగ్రెస్ నాయకులు ఆయనపై దాడి చేశారని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడి వల్లనే పోలీసులు విలేకరి పై తప్పుడు కేసు నమోదు చేశారని వారు ఆరోపించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన బదులు బాధితుడిపై కేసు పెట్టడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరిపై నమోదైన తప్పుడు కేసును వెంటనే రద్దు చేసి ఆయనకు రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుతోట రాజన్న (మాజీ ్రాూజూ చైర్మన్), గువ్వల రవి (సర్పంచ్), నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జిల్లెల్ల మహేష్ గౌడ్, బండ గణేష్, ఎన్న రవి, చి. రాములు, తలండి అశోక్, బెడ్డల శ్రీనివాస్, వడుగురి బాపు, బెలాజీ, ఎ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భకబ్జాదారు నుండి మాకు న్యాయం కావాలి...

మమ్మల్ని మోసం చేసిన భూ కబ్జాదారులు నిలదీస్తే చంపుతా అని బెదిరిస్తున్నాడు.

మా భూమి మాకు రాకపోతే ఆత్మహత్య శరణ్యం.,

హెచ్ ఆర్ సి కు, డిజిపి కు, మల్కాజిగిరి కమిషనర్ కు కమలాకర్ రెడ్డి పై ఫిర్యాదు..













**మార్చి 11 (హంస కలంన్యూస్):** హైదరాబాద్ లోని హైదర్ గూడ అత్తాపూర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు మాట్లాడుతూ.... అంబర్ పేట్ ప్రాంతానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల బాబురావు, ఎడ్ల అశోక్ లు ముగ్గురు అన్నదమ్ములు. వీరి తండ్రి నుండి సంక్రమించిన ఆస్తి సర్వే నంబర్ 33/10, 33/11 చెంగిచెర్ల లో 22 ఎకరాలకు గాను వీరు వెంచర్ వేసినారు. అందుకుగాను 444 ప్లాట్లను ఈ ముగ్గురు అన్నదమ్ములు అంబర్పేట ప్రాంతానికి చెందిన కమలాకర్ రెడ్డి అనే వ్యక్తికి కమిషన్ బేస్ పైన ప్లాట్లు విక్రయించే వారు. కమలాకర్ రెడ్డి తెలివిగా ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో పెద్దవాడైన శ్రీనివాస్ (73) నుండి ఒరిజినల్ పత్రాలు నమ్మించి 47 ప్లాట్లను సుమారు ( 10300 చదరపు గజాల) ఎవరికి తెలియకుండా ఎడ్ల శ్రీనివాస్ సంతకాన్ని ఫోర్జరీ చేసి 47 ప్లాట్లను కాజేశాడు. ముగ్గురు అన్నదమ్ములు కమలాకర్ రెడ్డిని నిలదీస్తే రౌడీలు, గుండాలతో బెదిరిస్తూ, రాజకీయ అండబలంతో కోర్టులో వేసిన దావా ను కూడా తప్పు పట్టించి ఈ ముగ్గురు అన్నదమ్ముల కుటుంబాల సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మీడియా సమావేశంలో వ్యక్తపరిచారు. అదేవిధంగా త్వరలో హ్యూమన్ రైట్స్ కమిషన్ కు , రాష్ట్ర డిజిపి కు, మల్కాజిగిరి కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు..

## హైదరాబాద్‌లో దోశ, పూరి, వడ బంద్

**మార్చి 11 (హంస కలంన్యూస్):** ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం కారణంగా గ్యాస్ కొరత దీంతో తాత్కాలికంగా మూసివేత దిశగా హోటళ్లు, హాస్టళ్లు, మెస్‌లు మెనూను కుదించి, ధరలు పెంచిన మరికొన్ని హోటళ్లు వండేందుకు ఎక్కువ నూనె తీసుకునే, ఎక్కువ సమయం తీసుకునే టీ, కాఫీ, చపాతీ, దోశ, పూరిలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన హైదరాబాద్ ఐటీ కారిడార్ హోటళ్ల అసోసియేషన్ఎక్కువ సేపు వండే వంటలను తగ్గించి అన్నం, సాంబార్, పప్పు, రసంలనే వడ్డిస్తున్న హైదరాబాద్‌లోని పీజీ హాస్టళ్లు, మెస్‌లు రెండు, మూడు రోజులైతే వీటిని పూర్తిగా నిలిపివేసి, హాస్టళ్లను తాత్కాలికంగా మూసివేయడం తప్పదని తెలిపిన నిర్వాహకులు రవాణా ఛార్జీలు పెరగడంతో దోశ, పూరి, వడలపై కనీసం రూ.15.. ఇడ్లీ, ఉప్మా లాంటి వాటిపై కనీసం రూ.10 వరకు పెంచిన పెద్ద హోటళ్లు



# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

# జమిలి ఎన్నికలు




సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో బీజేపీ ఈసారి 'ఒకే దేశం ఒకే ఎన్నిక' వంటి క్లిష్టమైన కార్యాలను తలకెత్తుకోదని అనుకున్నారు. సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేయాల్సిరావడమే అందుకు కారణం. అయితే, ఈ అంచనాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ఏకకాల ఎన్నికల గురించి ప్రస్తావించారు. అంతులేని ఎన్నికల చక్రభ్రమణంలో నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని నొక్కిచెప్పారు. అన్నట్టే బిల్లులను సిద్ధం చేసి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడం, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపడం చకచక జరిగిపోయాయి. అయితే, నాలుగు చట్ట సవరణలు, 18 రాజ్యాంగ సవరణలు చేస్తే గానీ జమిలి ఎన్నికలు సాధ్యం కావనే విషయం గమనార్హం. మాజీ రాష్ట్రపతి కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ, గత మార్చిలో సమర్పించిన నివేదికలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' భావనను బలంగా సమర్థించింది. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనాపరమైన సుస్థిరత, విధానపరమైన స్పష్టత ఏర్పడి దేశానికి మేలు కలుగుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రక్రియ ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందని, అనవసరమైన హైరానా తప్పుతుందని, అధిక ఓటింగ్ నమోదుకు అవకాశం ఉంటుందని, దేశంపై ఎన్నికల నిర్వహణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఆ కమిటీ సూచించింది. పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని, అదేవిధంగా 100 రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సూత్రప్రాయంగా అనేక పార్టీలు ఈ మార్పులకు అనుకూలమే అయినప్పటికీ అవి జరిగే తీరుతెన్నులపైనే అనేక అనుమానాలున్నాయి. వాటి నివృత్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. బిల్లులు ఓటింగ్‌కు వచ్చేది బడ్జెట్ సమావేశాల్లోనే కనుక దేశంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను రాబట్టాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల అనుసంధానం ఎప్పుడు, ఎలా జరుగుతుందనే విషయంలో స్పష్టత రావాలి. అందుకు దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాలి. నిజానికి ఏక కాల ఎన్నికల విషయమై దేశంలో ఏకాభిప్రాయం లే దు. దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు. ఎన్నికల వ్యయం తగ్గడం మొదలుకొని ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దాకా పలు కారణాలను దీని సమర్థకులు చూపిస్తుంటారు. ప్రాంతీయ అస్తిత్వాలు, ఆకాంక్షలు వెనుకతట్టు పడతాయని, సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుందని, లోక్‌సభతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరిపితే జాతీయవాద ఎజెండా ముందుకువచ్చి రాష్ట్రాల ప్రాధాన్యాలు నిర్ణయాత్మకం కాకుండా పోతాయనేవి వ్యతిరేకుల ప్రధాన అభ్యంతరాలు. ఈ నేపథ్యంలో జమిలి వంటి సుదూర పర్యవసానాలు కలిగిన మార్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగువేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.


**ముందు ఈసీకి ఎన్నికలు పెట్టండి**

'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సంగతి తర్వాత గానీ, ముందు ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు నిర్వహించండి. రాష్ట్రపతిని ఎన్నికల ద్వారా నియమిస్తున్నప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎందుకు ఎన్నుకోకూడదు?


# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!
















ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయా ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!